# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 58 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 19, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

### ఎంఐఎం నేత అసదుద్దీన్ ప్రకటన



హైదరాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విధానం ఇది ఫెడరలిజాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాకు తప్ప.. ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని పేర్కొన్నారు. ఈ అంశంపై మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం నేపథ్యంలో మనకు ఏక కాల ఎన్నికలు అవసరం కాదని తేల్చిచెప్పారు.

## నా హయాంలో భారత్‌లో

# బంధం బలోపేతం

- రక్షణ, సహకారరంగాల్లో వ్యూహాతమక భాగస్వామ్యం
- అమెరికా వస్తున్న మోడీతో తప్పకుండా భేటీ అవుతా
- మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ వెల్లడి
- అధ్యక్ష పదవికి పోటీ చేయడం ప్రమాదకరమని వ్యాఖ్య




వాషింగ్టన్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): తాను దేశాధ్యక్షుడిగా ఉన్న హయాంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు మరింత పటిష్టమ య్యాయని మాజీ అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మరీ ముఖ్యంగా రక్షణ, వ్యూహాత్మక సహకార రంగాల్లో చోటు చేసుకున్న పురోగతిని ట్రంప్ ఈ సందర్భంగా వివరించారు.

ఆ క్రమంలో చైనా ప్రభావాన్ని తగ్గించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సైతం మిగతా.. 2లో



# జానీమాస్టర్‌పై ఫోక్సో కేసు నమోదు

- పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్
- బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
- జానీది లవ్ జిహాదీ కేసన్న బిజెపి మహిళామోర్చా

హైదరాబాద్, సెప్టెంబర్18(నమస్తే ఉదయం): జానీ మాస్టర్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇప్పటికే బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకటనను పోలీసులు రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది. మైనర్‌గా మిగతా.. 2లో

## పిల్లల భవిష్యత్ కోసం

# దీర్ఘకాలం పెట్టుబడి

- అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం



న్యూఢిల్లీ,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు మిగతా.. 2లో



## జమిలి ఎన్నికలకు

# గ్రీన్ సిగ్నల్

- మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోదం
- వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- 8 మంది సభ్యులతో కమిటీ

ఢిల్లీ,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): కేంద్రప్రభుత్వం జమిలి ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. మిగతా.. 2లో



## మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా

# గడీల మధ్య లేదు

- ఇది ప్రజల కోసమే పని చేసే ప్రజా ప్రభుత్వం
- ఎంఎంఈలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఎంఎంఈ పాలసీ- 2024 ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్18(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎంఈ లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఎంఎంఈ పాలసీ-2024ను ఆవిష్కరించాం. దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న పరిస్థితుల్లో, నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో వ్యవహరించారు.

పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు తీసుకొచ్చారు. సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేం దుకు మంత్రి శ్రీధర్‌బాబు గొప్ప ఆలోచన చేయడం అభినందనీయం. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే ఎంఎంఈ పాలసీ-2024 ను ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళతాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించింది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగించడానికి మాకు అభ్యంతరం లేదు.

రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలను తొలగించేందుకు మా ప్రభుత్వం వెనక్కు తగ్గదు.ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం..టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి సంయుక్తంగా రూ.2400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం.పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇందులో శిక్షణ ఇవ్వనున్నాం.

యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తలు నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం.

వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది.ఇది రాజకీయ ప్రయోజనాల కోసం కాదు.రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం..అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతు కుటుంబానికి సరిపోవడంలేదు.

తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే ఇతర కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు ప్రోత్సహించండి. మిగతా.. 2లో

## బీజేపీ కార్యకర్తలకు

# మోదీ బర్త్ డే తోఫా

- ఎంపీ ఎన్నికల్లో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేసినోళ్లకు బండి 'ప్రజాస్వామ్య కానుక'
- కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్ లోని 222 పోలింగ్ బూత్ కమిటీలను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అత్యధిక పోలింగ్ నమోదు చేయించాలని పిలుపు
- దేశంలోనే తొలిసారి కొత్త సాంప్రదాయానికి తెరదీసిన బండి సంజయ్

కరీంనగర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు వేడుకలు కొనసాగు తున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ కార్యకర్తలకు 'ప్రజాస్వామ్య కానుక'ను అందించారు.



అదేమిటంటే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 80 శాతం అంతకంటే ఎక్కువ పోలింగ్‌ను నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను గుర్తించి ఘనంగా సన్మాంచారు. నగదు ప్రోత్సహకాన్ని సైతం అందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో గత కొంత కాలంగా ఎన్నికల పోలింగ్ శాతం నానాటికీ పడిపోతుండ టంతో ఒకవైపు ఎన్నికల సంఘం ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. హైదరాబాద్, సికింద్రాబాద్ సహా నగరాలు, పట్టణాల్లో పోలింగ్ శాతం 50, 60 శాతం దాటడం లేదు. ఇది గమనించిన బండి సంజయ్ మొన్నటి ఎంపీ ఎన్నికల సందర్భంగా "మీకు నచ్చితే ఏ పార్టీకైనా ఓటేయండి. అభ్యంతరం లేదు. కానీ తప్పనిసరిగా ఓటు మాత్రం వేయండి.' అని పిలుపునిచ్చారు. అదే సమయంలో బీజేపీ కార్యకర్తలకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. "నా పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఏ పోలింగ్ మిగతా.. 2లో

## ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే

# కుట్రలను మానుకో కేటీఆర్

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరిక

హైదరాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం):



గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లి, ఇక్కడికి ట్రీట్‌మెంట్ కోసం వచ్చే నిరుపేదల మనో స్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరం.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కార్పొరేట్ హాస్పిటళ్లు ఏ విధంగా ఎదిగాయో ప్రజలం దరికీ తెలుసు. ప్రభుత్వ దవాఖాన్లను ఎలా దెబ్బతీశారో కూడా జనాలు మర్చిపోలేదు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖాన్లను పది సంవత్సరాల పాటు నాశనం చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహా కుట్రలు చేయడం సిగ్గుచేటు. గాంధీ వంటి టెర్షియరీ కేర్ హాస్పిటళ్లకు అత్యంత విషమంగా ఉన్న పేషెంట్లు వస్తారు. చివరి మిగతా.. 2లో

# రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం

- మరుసటి రోజు నిమజ్జనం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు
- సజావుగా పూర్తి చేశామన్న సిపి సివి ఆనంద్



హైదరాబాద్,సెప్టెంబర్18 (నమస్తే ఉదయం): గణేశ్ నిమజ్జన కార్యక్రమం నగరంలో బుధవారం కూడా కొనసాగడం పోలీసులకు పరీక్ష పెట్టింది. ఎంతో పక్కాగా వ్యూహం రచించినా బుధవారం కూడా కొనసాగడంతో పోలీసులు ఇబ్బంది పడ్డారు. గణెశ్ నిమజ్జనం త్వరగా పూర్తిచేసేందుకు 25వేల మంది సిబ్బంది నిర్విరామంగా కృషి చేశారని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. రెండు షిఫ్టుల్లో పనిచేశారని చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 5 గంటలకి గణెశ్ శోభాయాత్ర చివరి భాగం ఎంజే మార్కెట్ వరకు చేరుకుందన్నారు. కొన్ని వాహనాలు మాత్రమే అప్రోచ్ రోడ్లలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 11 రోజుల్లో లక్ష విగ్రహాలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనమైనట్లు చెప్పారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని విభాగాల అధికారులకు అభినందనలు తెలిపారు. 8-9 గంటల మధ్య దాదాపు రోడ్లన్నీ సాధారణ ట్రాఫిక్ వెళ్లేందుకు వీలుగా అందుబాటులోకి వస్తాయని ఆశించినట్లు సీపీ చెప్పారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం ఒకరోజు సెలవు ఇస్తోందని.. కానీ కొందరు శోభా యాత్రలను సెలవు రోజు అర్ధరాత్రి, తెల్లవారుజామున నిమజ్జనాలు చేస్తున్నారని తెలిపారు. ఇలా చేయడం వల్ల నిమజ్జనం మరుసటిరోజు సాయంత్రం వరకు జరుగుతోందన్నారు. దీనివల్ల నిమజ్జనం ఆలస్యం అవడంతో పాటు... సామాన్య జనాలకు కూడా ఇబ్బంది అవుతోందన్నారు. మిగతా.. 2లో



## మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

### షెడ్యూలు ఖరారు చేస్తున్న పిసిసి చీఫ్

హైదరాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం): రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ మిగతా.. 2లో



## ఆలయ విశిష్టతకు

# భంగం వాటిల్లకుండా అభివృద్ధి పనులు

- చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తలు
- ఆలయ పనుల పురోగతిపై మంత్రి సురేఖ సమీక్ష

హైదరాబాద్,సెప్టెంబర్18 (నమస్తే ఉదయం): రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో చేపట్టే అభివృద్ధి పనులు దేవాలయాల ప్రాశస్త్యం, క్షేత్ర విశిష్టతకు భంగం కలగకుండా, చారిత్రక ఆనవాళ్ళు దెబ్బతినకుండా జాగ్రత్తగా చేపట్టాలని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్టంలోని ప్రముఖ దైవ క్షేత్రాలైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ప్రగతి, వైటిడిఎ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతికి చేపడుతున్న కార్యక్రమాలు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై సచివాలయంలో మంత్రి కొండా సురేఖ దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డిఈఈ ఐశ్వర్య, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోటి వేదపాఠశాల ఛైర్మన్ మిగతా.. 2లో

# జమిలి ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది.సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది.

**కోవిద్ సిఫార్సులు ఇవీ..**

191 రోజుల సుదీర్ఘ అధ్యయనం తర్వాత...రాష్ట్రపతికి 18,626 పేజీల నివేదికను అందించిన కోవింద్ కమిటీ.

జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలోని ఐదు అధికరణల సవరణ ఆవశ్యకం.

ఆర్టికల్ 324ఏ, 325 ప్రకారం ఓటర్ల జాబితా సవరణ తప్పనిసరి.

జమిలి ఎన్నిక లకు రెండంచల విధానం సిఫారసు.

మొదట లోక్‌సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలకు.

మొదటి దశ పూర్తైన వంద రోజుల్లోపు... రెండవ దశలో స్థానిక సంస్థల ఎన్నికలు.

ఏదేని కారణం చేత పార్లమెంట్ లేక అసెంబ్లీ నిర్ధారిత కాలపరిమితికన్నా ముందే రద్దు అయితే... మిగిలిన పదవీ కాలానికి మాత్రమే ఎన్నికలు జరగాలని సిఫారసు.

# జానీమాస్టర్‌పై పోక్సో కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సమయంలోనే జానీ ముంబై హోటల్‌లో తనపై అత్యాచారం చేసినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు జానీ కేసులో ఎఫ్ఐఆర్‌లో పోక్సో చట్టాన్ని నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీని పట్టుకునేందుకు పోలీసులు కొన్ని బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు అందడంతో రాయదుర్గం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 376తో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం (323) క్లాజ్ (2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లైంగికంగా వేధిస్తున్నారంటూ ఓ జూనియర్ డ్యాన్సర్ ఫిర్యాదు చేసింది. అత్యాచారంతో పాటు బెదిరించి కొట్టాడంటూ బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. ఫిర్యాదు చేసిన యువతి వయసు 21 సంవత్సరాలు అని తెలిసింది. గత కొంతకాలంగా తనపై జానీ మాస్టర్ లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం చేశాడని యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దీనిపై టాలీవుడ్‌లో రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు జానీ మాస్టర్ కేసుపై 'బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు. ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలను ప్లాన్ ప్రకారం ట్రాప్ చేస్తున్నారు. మతం మార్చుకుని పెళ్ళి చేసుకోవాలని జానీ బాధితురాలని వేధించాడు. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే జానీ వేధిస్తున్నాడని ఫిర్యాదులో తెలిపింది. బాధిత అమ్మాయికి న్యాయం జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి వెల్లడించారు.

# అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

# బీజేపీ కార్యకర్తలకు మోదీ బర్త్ డే తోఫా

(మొదటి పేజీ తరువాయి)

బూత్‌లోనైతే 80 శాతం, అంతకుమించి ఓట్లు పోలవు తాయనే ఆ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకంతోపాటు ఘనంగా సత్కరిస్తా"అని ప్రకటించారు. ఈ నేపథ్యలో ఎన్నికల ఫలితాల అనంతరం ఏ పోలింగ్ బూత్ లో 80 శాతనికిపైగా ఓట్లు పోలయ్యాయనే వివరాలను సేకరించారు. ఒకటి రెండు కాదు... ఏకంగా 222 పోలింగ్ బూత్ లలో ఏకంగా 80 శాతం అంత కంటే ఎక్కువ ఓటింగ్ నమోదైనట్లు జాబితా రూపొందించారు. కొన్ని పోలింగ్ బూత్ లలో బీజేపీకి తక్కువ ఓట్లు పోలైనట్లు గుర్తించినప్పటికీ, వాటిని కూడా ఈ జాబితాలో చేర్చారు.

నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బీజేపీ పక్షం రోజుల పాటు 'సేవా పఖ్వాడ' పేరిట అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్‌లో ఆయా పోలింగ్ బూత్ కమిటీ సభ్యులందరినీ పిలిపించి వారిని ఘనంగా సన్మానించారు. నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. బీజేపీ కార్య కర్తల కష్టం ఫలితంగానే తన పార్లమెంట్ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక ఓట్లు పోలయ్యాయన్నారు. గత ఎన్నికల్లో తనను ఓడించాలని కేసీఆర్, రేవంత్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కువసార్లు పర్యటించారని, అయినప్పటికీ కార్యకర్తల శ్రమ ఫలితంగా 2 లక్షల 20 వేలకుపైగా మెజారిటీ వచ్చిందన్నారు.

వాస్తవానికి దేశంలో ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ కూడా పోలింగ్ శాతం పెంపుపై పెద్దగా దృష్టి సారించలేదు. తమ పార్టీ అభ్యర్థి గెలిస్తే చాలనే భావనతో ప్రచారం చేసిన సందర్భాలే అనేకం ఉన్నాయి. కానీ ఏ పార్టీకైనా ఓట్లేయండి. కానీ ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అంటూ బండి సంజయ్ పిలుపునివ్వడమే కాకుండా అత్యధిక ఓటింగ్ నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను నగదు ప్రోత్సహంతో ఘనంగా సన్మానించి సరికొత్త సాంప్రదాయానికి తెరదీశారు. భవిష్యత్తులోనూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ మీ పోలింగ్ బూత్ పరిధిలో అత్యధిక ఓట్లు పోలయ్యేలా చేసి కరీంనగర్ పార్లమెంట్‌ను దేశంలోనే అగ్రభాగాన నిలపాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. అంతకుముందు బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మోదీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. పలువురు బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేశారు.

# ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకో కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

నిమిషం వరకూ వాళ్ల రోగాన్ని నయం చేసి, ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తిమేర ప్రయత్నిస్తారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారు. అందుకే దేశంలోని ఏ టెర్షియరీ కేర్ హాస్పిటల్‌లోనైనా, ప్రతి నెలా పదుల సంఖ్యలో మరణాలు జరుగుతుంటాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారు. ఆయన అజ్ఞానికి, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే ఆయన సహజ గుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయి. గాంధీని నాశనం చేసి, పేషెంట్లను రానీయకుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ధి చేకూర్చాలని ఆయన కుట్ర పన్నుతున్నారు. ఆ కుట్రలో భాగంగానే గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లుతున్నారు.

ఇకనైనా ఇలా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే, ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారు.గాంధీ దవాఖానకు వచ్చేది దొర జనం కాదు, నా జనం. నేను కూడా పాత గాంధీ హాస్పిటల్‌లోనే పుట్టిన. నా జనాల బాగోగులు చూసుకోవడం నా బాధ్యత అని ఇదివరకే చెప్పాను. మళ్లీ చెబుతున్నాను. బీఆర్‌ఎస్ కుట్రలను నమ్మి భయపడకండి. ధైర్యంగా వచ్చి చికిత్స చేయించుకోండి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నాం. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

# మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు

**మొదటి పేజీ తరువాయి..**

వ్యాపారాల్లో రాణించేలా ఎదగాలి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేయబోతున్నాం. మూసీ అంటే మురికి కోపం కాదు... మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నాం.

మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ఇది ప్రజల కోసమే పని చేసే ప్రజా ప్రభుత్వం. మా ప్రభుత్వంలో తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.మా ప్రభుత్వం స్వయంసహాయక సంఘాల మహిళలను



కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తోంది. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం..

అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. ఎంఎంఈలు బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకా శాలు మెరుగవుతాయి.

ఎంఎంఈలకు మా ప్రభుత్వం సంపూర్ణ సహ కారం అందిస్తుంది.

# నా హయాంలో భారత్‌లో బంధం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. వివిధ సందర్భాల్లో వాణిజ్య వివాదాలు నెలకొన్నప్పటకీ.. క్వాడ్ తరహా కార్యక్రమాల ద్వారా లోతైన భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో యూఎస్ పర్యటనకు రానున్న భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటి కానున్నట్లు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిచిగాన్‌లోని ఫ్లింట్ నగరంలో భారత్–అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఒక అద్భుతమని ఆయన అభివర్ణించారు. వచ్చే వారం యూఎస్ వస్తున్న ఆయన తనను కలుస్తారని తెలిపారు. అయితే ప్రధాని మోదీతో తాను ఎక్కడ భేటీ అయ్యేది మాత్రం ట్రంప్ వివరించ లేదు. 2017 నుంచి 2021 మధ్య తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నానని.. ఆ సమయంలో భారత్, అమెరికా సంబంధాలను డోనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే యూఎస్‌లోని హ్యూస్టన్‌లో భారత ప్రధాని 'హౌడీ మోడీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ నాయకుడు, అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు అదే పార్టీకి చెందిన బరాక్ ఒబామాతో సైతం ప్రధాని మోదీ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతేడాది అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనం ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. సెప్టంబర్ 21 నుంచి 23 వరకు భారత ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా డెలావేర్‌లో జరగనున్న క్వాడ్ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఆ మరునాడు లాంగ్ ఐలాండ్‌లో నిర్వహించే మోదీ, యూఎస్ ప్రొగ్రస్ టు గెదర్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు భారీగా ప్రవాసీ భారతీయులు దరఖాస్తు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ యూఎస్ పర్యటనలో భాగంగా పలు కంపెనీల సీఈవోలతో ప్రధాని భేటీ కానున్నారు. అలాగే ఐక్యరాజ్య సమితిలో సైతం ప్రధాని మోదీ ప్రసంగించ నున్నారు. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి.

రిపబ్లిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రంప్‌పై ఇప్పటి వరకు రెండు సార్లు హత్యాయత్నం జరిగింది. వాటి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నం జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత.. ఆయన తొలిసారి ప్రచారం నిమిత్తం బయటకు వచ్చారు. ప్రచారంలో పాల్గొన్న ట్రంప్.. అధ్యక్ష పదవికి పోటీ చేయడంపై కీలక వ్యాఖ్యలు చేశారు.

వేలాది మంది మద్దతుదారులతో కలిసి ఈవెంట్‌ను నిర్వహించడం గొప్ప అనుభవం. కానీ, కార్ రేసింగ్, బుల్‌రైడ్‌లో పాల్గొనడం ఎంత ప్రమాదకరమో... అదే మాదిరిగా అధ్యక్ష రేసులోకి దిగడం కూడా అంతే ప్రమాదకరం. అధ్యక్షుడు అవుతారని అనుకున్నవారిపైనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని మించిగాన్‌లో ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లోని తన గోల్ఫ్ కోర్టులో ట్రంప్ ఆడుతుండగా.. ఆయన సమీపంలో దుండగుడు భారీ రైఫిల్‌తో సంచరించడం సంచలనం సృష్టించింది. ట్రంప్‌పై మరోసారి హత్యాయత్నం జరిగిందంటూ సీక్రెట్ సర్వీస్ అధికారులు ప్రకటించారు. అయితే.. ఈ ఘటనలో ట్రంప్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్న ఘటనపై డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆయన క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందిందని.. అమెరికాలో హింసకు తావులేదని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది.

అధ్యక్షుడు జో బైడెన్ కూడా స్పందించారు. ట్రంప్‌పై కాల్పులకు యత్నించిన నిందితుడు ర్యాన్ వెస్లీ రౌత్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే..గత జులైలో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. నాడు ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకువెళ్లింది. వెంట్రుకవాసిలో ఆయన మృత్యువును తప్పించుకున్నారు. ఇటీవల జరిగిన కాల్పుల నుంచి తప్పిం చుకున్న ట్రంప్.. తాజాగా ప్రచారంతో దూసుకుపోతున్నారు.

# ఆలయ విశిష్టతకు భంగం వాటిల్లకుండా అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి)

గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు అటవీ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల సమన్వయంతో ఎలాంటి ఆటంకాలు కొనసాగేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటి నివేదిక సమర్పించిన తర్వాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణతాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి ఛైర్మన్ గా రాయగిరిలో 20 ఎకరాల్లో 43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనుట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. సిద్ధమైన అన్నదాన సత్రాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంతి సురేఖ తెలిపారు. యాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్ పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ్ గొప్ప ఉపశమనం లభించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు.స్టీల్ తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ్ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చి పెడుతుందని మంత్రి అన్నారు. 3 నెలల్లో ఈ లింకింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టేలా మంత్రి సురేఖ దిశా నిర్దేశం చేశారు.

ఖచ్చితమైన ప్రణాళికతో కీసరగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం రామప్ప దేవాలయం స్ఫూర్తితో కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నాట్యమండపం, పరిసరాలను తీర్చిదిద్దాలని సూచించారు. దేవాలయం చుట్టూ ఉన్న లక్ష్మీనరసింహా, ఆంజనేయ, నాగదేవతల ఆలయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి అభివృద్ధి పనులతో సంబంధమున్న ఆయా శాఖలకు పంపి ఆమోదం తీసుకోవాలన్నారు. శ్రావణమాసం, కార్తీక మాసాల్లో విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటు న్నందున భక్తుల తాకిడిని తట్టుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశర చేశారు. దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించే పుస్తకాల ముద్రణతో పాటు వెబ్సైట్ ను ఆధునీకరించాలని సూచించారు. దీర్ఘకాల మనగలిగేలా, భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా పర్యావరణహిత విధానాలను అనుసరిస్తూ పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. శ్రీరాముడు ప్రతిష్టించినట్లుగా చెప్పబడుతున్న కీసరగుట్ట దేవాలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూచించారు.

కులవృత్తులు, మహిళాసంఘాల సభ్యులకు దేవాదాయ శాఖ తరపున ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చేర్యాల నకాషీ చిత్రకళ, పోచంపల్లి చేనేత, పట్టు వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసే దిశగా కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు. సవరణలతో కూడిన మాస్టర్ ప్లాన్ పై సమీక్ష అనంతరం సీఎంకు సమర్పించి వెంటనే పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గోదావరి నదీ తీరంలోనే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కొలువై ఉన్నందున నదికి వరదలు వస్తే ఆ ముంపు ప్రభావం లేకుండా పలు దశల్లో చేపట్టిన పనుల వివరాలను కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. ఈ దిశగానే అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు, మహాపుష్కరాల సమయంలో లక్షలాదిగా వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా సూచించారు. యాదగిరి గుట్టతో పాటు భద్రాచలంలోనూ పూజా కార్యక్రమాలకు పూలు, తులసి వంటి పవిత్ర పత్రాలను బయటి నుంచి కొనకుండా దేవాలయ భూముల్లోనే వాటి పెంపకం చేపట్టేలా ఉద్యానవన శాఖ సహకారం తీసుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. దేవాలయాన్ని ఆనుకుని ఉన్న రోడ్డు విస్తరణలో భాగంగా కుసుమ హరనాథ దేవాలయం దెబ్బతినే పరిస్థితులుంటంతో ప్రత్యామ్నాయ మార్గాలను మంత్రి సురేఖ సూచించారు. దీని చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం అందించాలన్నారు. రాముడు దక్షిణ భారతదేశంలో తిరుగాడిన ప్రాంతాల వివరాలను వివరిస్తూ డిజిటల్ మ్యూజియం ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించగా మంత్రి సురేఖ ఆమోదం తెలిపారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు నిమిత్తం మంత్రి సీతక్కతో చర్చిస్తానని అన్నారు.

అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఆకర్షణీయమైన లైటింగ్, ఫౌంటెన్స్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డిసూచనల మేరకు పర్యాటకశాఖ, దేవదయ శాఖ సంయుక్తంగా మూడు సర్క్యూట్లలో భక్తులకు విఐపి దర్శన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతమైతే మరిన్ని రూట్లలో ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కొమురవెల్లి ఒక సర్క్యూట్‌గా, మన్యంకొండ, శ్రీరంగపూర్, జోగులాంబ దేవాలయం, అమ్మపల్లి దేవాలయం ఒక సర్క్యూట్ గా, డిచ్ పల్లి దేవాలయం, బాసర, కామారెడ్డిలో ప్రముఖ దేవాలయాలు ఒక సర్క్యూట్‌గా భక్తులకు విఐపి దర్శన సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకునే భక్తులకు సంబంధిత దేవాలయ మొమెంటో అందించి, శాలువాతో సత్కరించనున్నట్లు అధికారులు మంత్రికి స్పష్టం చేశారు. గైడ్, వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్‌లు విఐపి భక్తులకు సేవలందించనున్నట్లు కమిషనర్ హన్మంతరావు మంత్రి సురేఖకు వివరించారు.

# రాహుల్‌కు ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలి

## విమర్శలకు తోణం సమాధానం ఇవ్వాలి: సీతక్క

**మహబూబాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం):** రాహుల్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక బిజెపి, బిఆర్ఎస్ అవాకులు చవాకులు పేలుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కాబోయే ప్రధాని అబ్యర్థిపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.జిల్లాలో మంత్రి సీతక్క పర్యటించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిథులు, అధికారులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఏజన్సీ ప్రాంతం కావడంతో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ.. బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే అన్నారు. బీజేపీ రాహుల్ గాంధీని... బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశామయన్నారు. గంగారం, కొత్తగూడ మండలంలో నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించారు. హర్యానాలో బీజేపీ ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీనీ చంపుతామని బెదిరిస్తూ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని.. వెంటనే వారిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఇందిరాగాంధీ కుంటుంబం పై బీజేపీ కుట్ర చేస్తుందంటూ.. వెంటనే ప్రధాని మోదీ రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై బీజేపీ కుట్రలును తిప్పికొడతామని.. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణను బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూసిందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భాష దారుణంగా ఉందని .. హుజూరాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే రోడ్డు ఎక్కాడని విమర్శించారు.

# మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్‌కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్‌కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది.

మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు. ఇకపోతే పార్టీలో సీనియర్ నేత మహేష్ కుమార్‌కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్‌కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళుంటారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్‌కు పీసీసీ పదవి దక్కింది.

# రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఏడాది నుంచి అయినా ఈ పద్ధతి మానుకోవాలని కోరారు.

11వ రోజే నిమజ్జనం పూర్తి చేసేలా తరలిరావాలని కోరుతున్నట్లు సీవీ ఆనంద్ పేర్కొన్నారు. లక్ష విగ్రహాలు హుసేన్ సాగర్ లో నిమజ్జనం అయ్యాయి అని అంచనా వేస్తున్నామన్నారు. బందోబస్తు పరంగా పూర్తి స్థాయిలో ఉందని.. ట్రాఫిక్ విడుదల చేస్తున్నామని చెప్పారు. గత ఏడాది కన్నా ముందే ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చామని.. దాదాపుగా అన్ని ఫ్లై ఓవర్‌లు వదిలేశామన్నారు. ప్రణాళిక ప్రకారం ఖైరతాబాద్ గణపతి ఉదయం 6:30 గంటలకు మొదలయి మధ్యాహ్నం 1:30 గంటలకు నిమజ్జనం పూర్తి అయ్యిందని.. ఇందుకు సహకరించిన ఉత్సవ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. తమ టీం లా అండ్ ఆర్డర్ అధికారులు చాలా బాగా కృషి చేశారన్నారు. సౌత్ వెస్ట్‌లో కొన్ని మండపాల నిర్వాహకులు ఇంకా ముందుకు రాలేదని... వారు అర్థం చేసుకోవాలన్నారు. నిన్న సెలవు ప్రకటించి నిమజ్జనం చేసుకున్నామని.. కానీ కొందరు ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. పోలీసులకు, జీహెచ్ఎంసీ అధికారులకు సహకరించాలని కోరారు. హుస్సేన్ సాగర్‌లో 5500 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని.. ఇవన్నీ రికార్డులో ఉన్నాయన్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా వచ్చాయని తెలిపారు. అవి దాదాపుగా 15 వేల వరకు ఉంటాయన్నారు.

15–20 అడుగుల విగ్రహాలు కొన్ని పలు ప్రాంతాల్లో ఆగిపోయాయన్నారు. అబిడ్స్‌లో అలాగే కొన్ని ప్రాంతాల్లో టస్కర్‌లు, వాహనాల కండిషన్ బాగోలేక ఆగిపోయాయని తెలిపారు. లేకపోతే ఇంకా త్వరగా నిమజ్జనం పూర్తి అయ్యేవన్నారు. తమ లా అండ్ ఆర్డర్... మిగితా పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ, మిగితా అన్ని విభాగాల అధికారులు అందరూ 40 గంటలకు పైగా పని చేస్తున్నారని తెలిపారు. వారందరికీ అభినందనలు తెలియజేశారు. చిక్కడపల్లి, ఈస్ట్ జోన్‌లో కొన్ని సమస్యలు వచ్చాయని.. తాగి గొడవలయ్యాయని తెలిపారు. మొత్తం 10 రోజుల్లో హుస్సేన్ సాగర్ లేక్‌లో లక్ష విగ్రహాలు నిమజ్జనం అయ్యాయయని చెప్పారు.

నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక





## భవాని కాలనీ లడ్డు 36 వేలకు సొంతం చేసుకున్న మహమ్మద్ షఫి

**శంషాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు లోని భవానీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డును మొహమ్మద్ షఫీ 36 వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు. భవాని కాలనీలో ఏర్పాటుచేసిన విగ్రహానికి నవరాత్రి పూజల అనంతరం లడ్డు వేలంపాట నిర్వహించారు. మతసామరస్యాన్ని చాటి చెబుతూ అదే బస్తీకి చెందిన మహమ్మద్ రఫీ వేలం పాటలో పాల్గొని 36వేల రూపాయలకు లడ్డూలు ఖరీదు చేశారు. లడ్డును ఖరీదు చేసిన మహమ్మద్ రఫీ ని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.

## విద్యతోనే అభివృద్ధి

### - జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):** విద్యుత్ అనే అభివృద్ధి జరుగుతుందని అందుకోసం విద్యార్థిని విద్యార్థులు విద్యలో మంచి ప్రావీణ్యం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సూచించారు. బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ధరూర్ కేజీబీవీ ను ఆకస్మికంగా సందర్శించారు.. ఈ సందర్భంగా పలు తరగతుల విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. చదువు ద్వారానే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను




అలంకరించవచ్చని అందుకు చదువు ఒకటే మార్గం అని తెలియజేశారు.

పాఠశాలలో గల వసతులకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పాఠశాల నిర్వహణకు సంబంధించి ఎస్ ఓ, మహిళా ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు.

## 2 లక్షల 70 వేల 900 పలికిన ప్రణవ భక్త సమాజం గణేష్ మండప లడ్డు

### లడ్డు వేలంపాటలో కైవసం చేసుకున్న చెట్టి గారి రోహిత్, కొలను నితీష్ రెడ్డి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం, స్వామి వివేకానంద యూత్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాథుడి లడ్డు 2 లక్షల 70 వేల 900 రూపాయలు ఈ లడ్డు వేలంపాటలో



స్థానికులు చెట్టిగారి రోహిత్ రావ్, కోలన్ నితీష్ రెడ్డిలు లడ్డును కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్నారు రోహిత్, నితీష్ రెడ్డి లను ప్రణవభక్త సమాజం ప్రతినిధులు సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించిన స్కేలింగ్ అప్ కోఆపరేటివ్స్ అవగాహన సదస్సులు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం):** కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్స్ ఉదయ్ కుమార్ సహకారముతో రాష్ట్రంలో స్కాలింగ్ అప్ కోఆపరేటివ్స్ అవగాహన సదస్సులు పెద్దపల్లి జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల వివరాలు, ఉద్దేశ్యాలు జిల్లా కలెక్టర్ కె.శ్రీహర్షకి వివరించినట్లు




డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు.ఈ అవగాహనా సదస్సులు ద్వారా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించటం జరుగుతుందని, గ్రామీణ సహకార సంఘములను బహుళార్థ ప్రయోజనాలు కలిగిన వ్యవస్థ గా తీర్చి దిద్దటానికి అనువుగాను, స్వంత ఆర్థిక నిధులను పెంపుందించుకునే విధంగాను, కంప్యూటరీకరణ ద్వారా జవాబు దారితనం, పారదర్శకత పెరిగి సభ్యుల భాగస్వామ్యం పెరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రార్ వారి మార్గ దర్శకత్వం లో నిర్వహించడం జరుగుతుందని సమన్వయ కర్త అన్నారు.

### ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీపై అసభ్య పదజాలం వాడిన

# వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే గైక్వాడ్‌పై పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు

**కొత్తకోట, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):** ఏఐసీసీ నేత భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై వివాదాస్పంద వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్రకు చెందిన శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్, బిజెపి నేత తన్వీందర్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని కొత్తకోట పోలీస్ స్టేషన్ లో బుధవారం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, బీచు పల్లి యాదవ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ... మహారాష్ట్రలోని విదర్భ జిల్లా బుల్దానా నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ నాలుక కోస్తే రూ.11 లక్షలు బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.

అదేవిధంగా బిజెపి నేత తన్వీవిందర్ సింగ్ రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తానని బహిరంగంగా మాట్లాడినందున ఈ ఇద్దరి రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకొని అధికార కూటమి సభ్యులు హద్దులు దాటి అత్యంత అభ్యంతరకర మాటలతో అనుచిత వ్యాఖ్యల చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ పై దాడి చేస్తామని బిజెపి నేతలు, శివసేన నేతలు హింసను ప్రోత్సహించేలా బహిరంగంగా బెదిరిస్తున్న




రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు

ఈ విషయంపై ప్రధాని మంత్రి గాని కేంద్ర హెూం శాఖ మంత్రి గాని స్పందించకపోవడం దేశ ఔన్నతం దిగజార్చే చర్యనని చట్టసభలలో ఉండే సభ్యులు ఎలా ప్రవర్తించాలో ఆ నేతలకు సూచించండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జే బోయోజ్,పి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, మాసన్న, సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, బాలకొండయ్య యాదవ్, బీసీ సెల్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, వల్లమాన్ శ్యామ్, ఎండి తయాబ్, లక్ష్మయ్య, యాదవ్, బాలరాజు, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనకు సహకరించిన అధికారులు, మండప నిర్వాహకులకు ధన్యవాదాలు: వై.శ్రీధర్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ నిమజ్జనం కార్యక్రమానికి సహకరించిన వివిధ శాఖల అధికారులు, ఆయా మండపాల నిర్వాహకుల అందరికీ రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై శ్రీధర్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ... రాజేంద్రనగర్‌లో గణేష్ నిమజ్జనం విజయవంతంగా చిన్నవి, పెద్దవి కలిపి 10 వేల ప్రతిమలు నిమజ్జనం చేశారన్నారు. ఈ ఏడాది రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ నిమజ్జనం మరో ట్యాంక్ బండ్‌గా ఎంతో కోలాహలంగా పండుగ వాతావరణంగా ప్రతీ రోజు వినాయక చవితి మొదలుకొని రోజు వందల విగ్రహాలు నిమజ్జనానికి రావడం జరిగిందన్నారు. 3 వ రోజు 1 క్రేన్, 5 వ రోజు 2 క్రేన్లు, 9 వ రోజు 3 క్రేన్లు, 11 వ రోజు నిన్న అనంత చతుర్దశి రోజు 4 క్రేన్లు అధికారులు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. అధికారులు ఈ సంవత్సరం నెల రోజుల ముందు సమావేశం ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరగడానికి చేయడం జరిగిందన్నారు. గణేష్ నిమజ్జనం ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ శశాంక్,సైబరాబాద్ సీపీ మహంతి అడిషనల్ సీపీ జాన్ డెవిస్ లు పత్తి కుంట సందర్శించడం జరిగిందన్నారు. ప్రధానంగా రాజేంద్రనగర్ డిప్యూటి కమిషనర్ రవికుమార్ ఎప్పటికప్పుడు అధికారులు సిబ్బందిని సమన్వయం పరిచి పత్తి కుంట శుభ్రంగా ఉంచటానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ప్రజలను కంటికి రెప్పలగా కాపాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులను ఏర్పాటు చేయడం




జరిగిందన్నారు . ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఎక్సిట్ 17 ఉన్నందు వలన ట్రాఫిక్ చాలా ఉన్న కంట్రోల్ చేయడం జరిగిందన్నారు. ఏసిపి శ్రీనివాస్ , సీఐ కాస్ట్రో, ట్రాఫిక్ సిఐ కిరణ్ కుమార్, ఏసిపి బాలాజీ , ఎస్ఓటి సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ , సబ్ ఇన్స్పెక్టర్, రాజశేఖర్ రెడ్డి, సిఐ రమణా రెడ్డి, అగ్నిమాపక దళ అధికారులు 24 గంటలు విధులు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ ఈఈ నరేందర్ గౌడ్, డి ఈ భద్రు, ఏఈ వెంకోబా, వినాయక చవితి ముందు అంచనాలు రూపొందించి ఏర్పాట్లను పర్యవేక్షించారన్నారు. జలమండలి రాజేంద్రనగర్ డివిజన్ జిఎం సాయి లక్ష్మి, డీజీఎం జోహార్ , మేనేజర్ జావేద్ లు మంచి నీళ్ళ సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. పారిశుద్ధ్య విభాగం డి ఈ శ్రీనివాసులు పత్తి కుంట ప్రాంతాన్ని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రపరచడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. రోడ్లు భవనాల శాఖ డి ఈ పూనమ్ లైటింగ్ ఏర్పాట్లను ఎంతో బాగా చేశారన్నారు. ఈ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఏడాది 4 క్రేన్ లు ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి అధికారులు,జోనల్ కమిషనర్ వెంకన్న తమ కుటుంబ సభ్యులతో వచ్చి పత్తి కుంట సందర్శించారన్నారు. రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, తహసిల్దార్ రాములు అదేవిధంగా ప్రతీ రోజు పనిచేసిన ఉత్సవ కమిటీ నాయకులు న్ మల్లా రెడ్డి,ఎం కొమరయ్య, పి మల్లేష్ యాదవ్, జగన్, జాయింట్ కన్వీనర్ బొక్కా బాల్ రెడ్డి , డివిజన్ బిజెపి అధ్యక్షుడు జి బాబురావు , అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులుఎస్ విజయ్ కుమార్, ఈ రవి. టీ మల్లేష్. ఈ వేణు గోపాల్,పవన్ రాజ్,రఘుమారెడ్డి,భాస్కర్ యాదవ్, స్వామి, సుదర్శన్ రెడ్డి, సురేష్,పెంటయ్య, ఎం జంగయ్య, కె నర్సింహ, గణేష్,లక్ష్మి నారాయణ ,కె శశిధర్, రాజు, వెంకటస్వామి, వై గోపాల్, 20 మంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతీ రోజు రాత్రి పగలు పూర్తి సమయం పని చేసి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. పాత్రికేయ మిత్రులు తమ మాధ్యమాల ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు సహకరించారన్నారు.



## తొండుపల్లి వినాయకుడి లడ్డు లక్ష అరవై వేల రూపాయలకు సొంతం చేసుకున్న శ్రీనివాస్ గౌడ్

**శంషాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డును వేలంపాటలో కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ సొంతం చేసుకున్నారు. 11వ వార్డులోని పోచమ్మ దేవాలయం వద్ద 11 రోజులపాటు భక్తులచే పూజలు అందుకున్న వినాయకుడి లడ్డూను బుధవారం వేలంపాట నిర్వహించారు . వేలం పాటలో లక్ష 60 వేల రూపాయలకు లావణ్య శ్రీనివాస్ గౌడ్ హస్తగతం చేసుకున్నారు. మొదటి లడ్డు కైలాసం చేసుకున్న కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ సొంతం చేసుకోగా రెండవ లడ్డు ను ఉదారి వినయ్ ఒక లక్ష 7వేలకు కైలాసం చేసుకున్నారు. వీరిని ఉత్సాహనిర్వాకులు ఘనంగా సన్మానించారు అనంతరం వినాయకుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇంజమూరి అమరేందర్ గౌడ్. పారేపల్లి ఈశ్వర్ గౌడ్. కొండా పరమేష్ గౌడ్సు.దర్శన్ గౌడ్. కుమార్ గౌడ్. సురేందర్ గౌడ్ ఇంజమూరి రాజు గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు పెట్రోల్ బంకును పరిశీలించిన డీజీఎం

**ధరూర్,సెప్టెంబరు 18(నమస్తే ఉదయం):** మండల కేంద్రంలోని సహకార బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ పెట్రోల్ బంక్ తోపాటు సహకార బ్యాంకును ఉమ్మడి జిల్లా డీజీఎం కృష్ణ ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని మొట్టమొదటి సారిగా ధరూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఇండియన్ పెట్రోల్ బంక్ నిర్వహించడం జరిగిందని దీనిని సహకార బ్యాంకు రైతులతో పాటు వివిధ వ్యాపారస్తులు గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసిన మొట్టమొదటి పెట్రోల్ బంకు జోగులమ్మ జిల్లాలో ఒకే ఒకటి ఉందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను వ్యాపారస్తులను కోరారు అదే విధంగా గత మూడు నాలుగు రోజుల కిందట నూతనంగా ధరూర్ మండల కేంద్రంలో సహకార బ్యాంకు ప్రారంభించడం జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు రైతులు కార్యాలయానికి వచ్చి పంట రుణాలను తీసుకోవాలని అందుకు సంబంధించిన రైతులకు రుణాలు అందజేయాలని ధరూర్ బ్యాంక్ సీఈఓ రాజును ఆయన ఆదేశించారు ధరూర్ సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో గోల్డ్ లోన్లు ప్రజలకు ఇచ్చే విధంగా చూస్తామని ఉమ్మడి జిల్లా డీజీఎం అన్నారు ఈ కార్యక్రమంలో గద్వాల హూ బ్రాంచ్ మేనేజర్ ఆంజనేయులు సూపర్వైజర్ రామాంజనేయులు బ్యాంక్ సిబ్బంది చాకలి వెంకటేష్ శాంతన్న పరిష తదితరులు ఈయన వెంట పాల్గొన్నారు.

నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక






## ఊట్‌పల్లి వినాయకుడి లడ్డు 5 లక్షలకు సొంతం చేసుకున్న కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్

**శంషాబాద్,సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):**
ఊట్‌పల్లి వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డును స్థానిక కౌన్సిలర్ కొండ ప్రవీణ్ గౌడ్ 5 లక్షల ఒక రూపాయికి ఖరీదు చేశారు. పది రోజులపాటు వినాయకుడి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం మంగళవారం రాత్రి వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. వినాయక ఉత్సవ నిర్వాహకులు గ్రామ పెద్దలు లడ్డూ వేలం పాట నిర్వహించారు. కోట పోటీగా సాగిన వేలం పాటలో స్థానిక కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్. ఐదు లక్షల ఒక్క రూపాయలకు చిన్న లడ్డును గోటూరి మురళి గౌడ్ ఒక లక్ష 41 వేల రూపాయలకు వినాయకుడి లడ్డూను సొంతం చేసుకున్నారు. వేలం పాటలో వినాయకుడి లడ్డు తనకు తాకడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని భజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## జోనల్ స్థాయి కబడ్డీ పోటీలో ప్రతిభ చాటిన శివరాంపల్లి జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):**
జోనల్ స్థాయి కబడ్డీ పోటీలో శివరాంపల్లి ఉన్నంత పాఠశాల బాలురు బాలికలకు ఫస్ట్ సెకండ్ బహుమతులు వచ్చినాయి ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి మెమొంటోలని బహుకరించారు ఈ కార్యక్రమంలో ఎం ప్రభాకర్ రెడ్డి ,అమ్మ ఆదర్శ



పాఠశాల అధ్యక్షురాలు సునీత రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్ , పాఠశాల పి ఈ డి లు గంగానాయక్, జ్యోతి,సుదర్శన్, నరసింహ చారి, జనార్ధన్ చారి, వెంకటయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ కే ధర్మారెడ్డి మృతి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ కే ధర్మారెడ్డి మృతి చెందారు. డాక్టర్ కె ధర్మారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. డాక్టర్ కె ధర్మారెడ్డి 1985లో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా ఉద్యోగంలో చేరారు. డాక్టర్ కె. ధర్మా రెడ్డి



1989-2011 రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో పనిచేశారు.

2011-2013లో పాలెం ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో ఏడిఆర్‌గా పనిచేశారు. విశ్వ విద్యాలయం పాలిటెక్నిక్ డైరెక్టర్‌గా 2013-2016 కాలంలో పనిచేశారు, 2016లో పదవీ విరమణ చేసారు.

2016-2022 విశ్వవిద్యాలయంలో కొన్ని నెలలు కన్సల్టెంట్, తర్వాత హైదరాబాదులోని హెటెరో డ్రగ్స్, అనురాగ్ యూనివర్సిటీలో పని చేశారు.

డాక్టర్ కే ధర్మారెడ్డి విశ్వవిద్యాలయానికి, వ్యవసాయ రంగానికి చేసిన సేవలను పలువురు శాస్త్రవేత్తలు, రైతులు కొనియాడారు.

## డిఎస్పీగా నిఖత్ జరీన్

### నియామక పత్రం అందచేసిన డిజిపి

**హైదరాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం):** భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం లభించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా నిఖత్ జరీన్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్నారు. నిఖత్ జరీన్‌కు మూడేళ్ల పాటు ప్రొబెషనరీ ట్రైనింగ్ ఉంటుంది. కాగా, గత నెల 1న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమెను గ్రూప్ వన్ స్థాయి అధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం హోంశాఖను ఆదేశించింది.





స్నేహిత హిల్స్ కాలనీలో కొలువుదీరిన ఘనాథుడు




భక్తి గీతాలు ఆలపించిన గాయానిని సన్మానిస్తున్న కమిటీ ప్రతినిధులు

## స్నేహిత హిల్స్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### లక్ష 42 వేల వేల 116 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న చంద్రశేఖర్, 8116/-కు కండువా కైవసం చేసుకున్న రాజ వర్ధన్ రెడ్డి

**బండ్లగూడ, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం):**
బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు స్నేహిత హిల్స్ కాలనీలో నెలకొల్పిన విగ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కాలనీవాసుల నిర్వహించారు. స్నేహిత హిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం భాస్కర్ రెడ్డి నేతృత్వంలో కమిటీ ప్రతినిధులు ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తి తో ముందుకు సాగారు. కమిటీ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి, తిరుపతయ్య గౌడ్, ప్రమోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సిద్దు, నందు, హరిత, లత, లావణ్య, సుజాత, మాధవి,, విజయలక్ష్మి లు ప్రతిరోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేయడానికి సమిష్టిగా కలిసి పనిచేశారు. ఈ మండపం వద్ద ఏర్పాటుచేసిన లడ్డును కాలనీవాసి చంద్రశేఖర్ 1,42,116 రూపాయలకు, రాజ వర్ధన్ రెడ్డి కండువాను 8116 రూపాయలకు కైవసం చేసుకున్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళా కానిస్టేబుల్ దుర్మరణం

**గద్వాల,సెప్టెంబర్18(నమస్తే ఉదయం):**
జోగులాంబ గద్వాల పోలీస్ శాఖలో విషాదం చోటు చేసుకుంది. నాగార్జున సాగర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రావణి(27) దుర్మరణం చెందింది.

నాగార్జున సాగర్ డ్యాం చూడటానికి బందువులతో కలిసి కారులో వెళ్లింది. వారు ప్రయణిస్తున్న కారును ఓ లారీ ఢీకొట్టడంతో శ్రావణి సంఘటన స్థలంలో మృతి చెందగా, అందులో ప్రయణిస్తున్న వారికి గాయలయ్యాయి. వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం యాపర్ల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఈశ్వరయ్య దంపతుల రెండవ కూతురు శ్రావణి 2020లో కానిస్టేబుల్ జాబ్ కు ఎంపికైంది. 2020లో వనపర్తి జిల్లా చిన్నంబావి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఆమె 2021లో కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. అప్పటి నుండి నేటి వరకు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో చివరిగా ఆమె పాల్గొన్నది. కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా కానిస్టేబుల్‌గా మంచి పేరు సంపాదించుకున్నారు. కాగ ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఓ యువకుడితో వివాహ నిశ్చితార్ధం జరిగిందని, ఆ యువకుడితో కలిసి నాగార్జున సాగర్ డ్యాంను చూడటానికి కారులో వెళ్లిందని గ్రామస్తులు తెలిపారు. శ్రావణి మృతి పట్ల యాపర్ల గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

శ్రావణి మృతి పట్ల జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్‌రావు, కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.










## రేవంత్‌ను కలిసిన పలువురు ప్రముఖులు

### సిఎంకు పలువురు విరాళాల చెక్కుల అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం):**
సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిల్మన్ గ్లోబల్ హోల్డింగ్స్ చైర్మన్ అండ్ సీఈఓ సంజీవ్ అహుజా కలిసారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఈవీ, సెమికండక్టర్ విభాగాల్లో పెట్టుబడులకు ఆసక్తి వెలిబుచ్చారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ జి.రామేశ్వర్ రావు కలిసారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనార్స్ ఆఫ్ ఇండియా అలీప్ ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల విరాళం అందించింది. అలీప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షురాలు అడుసుమిల్లి దుర్గా భవాని , సంయుక్త కార్యదర్శి పల్లవి జోషి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి ఆ మేరకు చెక్కును అందించారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 2.5 కోట్ల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు సింధూర శరణి,ఈడీ పునీత్ అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ వై.శోభ అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి





రూపాయల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ చక్రవర్తి అందజేసారు. వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మోల్డెక్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్



రాణా ప్రతాప్ అందజేసారు.

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.20 లక్షలు విరాళం టెక్నో పెయింట్స్ అందజేసింది...జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్ అందజేసిన టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్ రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోత్ కలిశారు.



**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733